పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

వైరా: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని యం.దివ్యశ్రీ 9.3 జీపీఏ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వై.విష్ణువర్ధన్ (8.8), గురుకుల బాలికల పాఠశాలకు చెందిన ఈ.అఖిల (9.5), సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని యన్.స్ఫూర్తి (9.8) జీపీఏలతో సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందించారు.

తెలంగాణ గిరిజన గురుకులంలో..

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగులో గల తెలంగాణ గిరిజన గురుకులంలో విద్యార్థిని ఏ.విజయలక్ష్మి 10 జీపీఏ సాధించించి. ఆమెతో పాటు బి.ప్రగతి, జె.త్రివేణి 9.8 జీపీఏ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా గరికపాడు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన బాణాల శృతి, సిరిపురం జెడ్పీహెచ్‌కు చెందిన వాకదాని రాణిలు 9.7 జీపీఏ సాధించారు.



ఏ.విజయలక్ష్మి 10 జీపీఏ

ఎర్రుపాలెం: మండలంలో పదో తరగతి విద్యార్థులు 86.51 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అన్ని యాజమాన్యాల్లోని ప్రభుత్వ పాఠశాలల 341 మంది పరీక్షలకు హాజరుకాగా 295 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో వై ప్రభాకర్‌రావు తెలిపారు. బనిగండ్లపాడు సెయింట్ ఆన్స్ పాఠశాల నూరుశాతం ఫలితాలు సాధించారు. ఎర్రుపాలెంలోని గురుకుల పాఠశాల బాలికలు టి.రుజ్విజ, సీహెచ్.వర్షితలు 9.5 జీపీఏతో సత్తా చాటారు.

కొణిజర్ల: మండలంలో పదో తరగతి విద్యార్థులు 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దగోపతి ఉన్నత పాఠశాల విద్యార్థినులు జలక ఉమాదేవి, బండారు అశ్వినిలు 9.7 జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్ఎస్ తనికెళ్లకు చెందిన కృష్ణచైతన్య, మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన జె.సింహాద్రి, మహాత్మాజ్యోతీబాపూలే బీసీ గురుకులం విద్యార్థి టి.సంజయ్ లు 9.5 జీపీఏతో సత్తా చాటారు.

బోనకల్: మండలంలో అన్ని పాఠశాలల్లోని పది విద్యార్థులు 227 మంది పరీక్షలు రాయగా 182 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 80.18 శాతం నమోదైంది. బ్రాహ్మణపల్లి పాఠశాలకు చెందిన పెద్దప్రోలు అఖిల 9.5 జీపీఏతో మండల ఫస్ట్‌ర్యాంక్ సాధించింది. అదే విధంగా కేజీబీవీ పాఠశాల, మహాత్మాజ్యోతీబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఆర్.వరుణ్, డి.దనుష్, కే.మహేష్ బాబులు 9.8 గ్రేడ్ సాధించారు. మండలంలోని షైన్ హైస్కూల్‌లో కె.సాయి మాన్విత, సీహెచ్ ఓంకార్‌లు 10 జీపీఏ సాధించారు.

తల్లాడ: బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 67 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ ఎస్.దామోదర్ ప్రసాద్ తెలిపారు. బిల్లుపాడు పాఠశాలకు చెందిన బండి నవ్య 9.5 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

ముదిగొండ: మండలంలోని పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ఇందిరజ్యోతి తెలిపారు. మండలంలోని ముదిగొండ, మాదాపురం, మేడేపల్లి, పమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రవీణ్, నగేష్, క్రిషితరెడ్డి, ఆదిలక్ష్మిలు అత్యధికంగా 9.8 జీపీఏ సాధించి సత్తా చాటారు. కమలాపురంలోని సాయిమెరిట్ స్కూల్, గోకినేపల్లిలోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు కూడా నూరుశాతం ఫలితాలు సాధించారు.

కారేపల్లి మండలంలో 87 శాతం ఉత్తీర్ణత..

కారేపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పది విద్యార్థులు 87 శాతం ఉత్తీర్ణత సాధించాని ఎంఈవో జయరాజు తెలిపారు. కారేపల్లి మైనార్టీ గురుకులం విద్యార్థి షేక్.ఓష్మా 9.8 జీపీఏ సాధించి మండలంలో ఫస్ట్‌గా నిలిచింది. కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్.సంధ్య 9.7 గ్రేడ్, బి.వైష్ణవి 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించారు. నిర్మలా హైస్కూల్ విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించారు.

కల్లూరు: పది పరీక్షల్లో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి షణ్ముక నాయుడు 9.8 జీపీఏతో సత్తా చాటాడు. గురుకుల పాఠశాలల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వెన్నవల్లి పాఠశాల, ఎర్రబోయినపల్లి పాఠశాల, చెన్నూరు, బత్తులపల్లి, చంద్రుపట్ల, పేరువంచ పాఠశాల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందించారు.

చింతకాని: మండల వ్యాప్తంగా 444 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 412 మంది ఉత్తీర్ణత సాధించారు. నామవరం ఉన్నత పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాధించారు. పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బాణాల గణేష్, నాగులవంచ ఆదర్శ పాఠశాలకు చెందిన కొలికపోగు మానస, రామకృష్ణాపురం సెయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన సామినేని వినీ 10 జీపీఏ సాధించి సత్తా చాటారు.



బాణాల గణేష్ 10 జీపీఏ

పెనుబల్లి: మండలంలోని టేకులపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన రసజ్ఞ 9.7 జీపీఏ సాధించింది. వీయంబర్ లక్ష్యా స్కూల్‌కు చెందిన విద్యార్థి, అరుణోదయ మెరిట్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

కొణిజర్ల: పీహెచ్‌ల్లో ప్రసవాల సంఖ్య పెంచడానికి సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాంబాబు సూచించారు. మండలంలోని కొణిజర్ల, పెద్దగోపతి పీహెచ్‌సీలను బుధవారం పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ - సంజీవని రిపోర్టులు సక్రమంగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, ప్రతీ పీహెచ్‌సీ, సబ్ సెంటర్ల స్థాయిలో జన ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వైద్యాధికారులు ఆర్.సురేష్, కె.రమేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు..



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

పెనుబల్లి: ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అధైర్యపడొద్దని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య భరోసా నిచ్చారు. బుధవారం మండలంలోని ముత్తగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్రావు, వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కృష్ణారావు, వ్యవసాయాధికారి ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లిలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు బుధవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, సొసైటీ చైర్మన్ రవి, స్థానిక రైతులు, నాయకులు పాల్గొన్నారు.

రైలుకు స్వాగతం పలికిన గ్రామస్తులు

కారేపల్లి: బెళగావి - మణుగూరు రైలు గాంధీపురం స్టేషన్‌లో నిలపటంతో ప్రజలు రైలుకు స్వాగతం ఫలికారు. రైలులో ఉన్న డ్రైవర్లకు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో వేముల రామ్మూర్తి, గ్రామస్తులు నాగేశ్వరరావు, భాస్కర్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా ?

సత్తుపల్లిరూరల్: రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్ టీపీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గడిపల్లి కవిత అన్నారు. బుధవారం సత్తుపల్లిలోని తుంబూరు గ్రామంలో ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో ముచ్చటించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు నిలిపి వేయాలి

ముదిగొండ: మండలంలోని యడవల్లి చెరువులో అనుమతికి మించి చేపడుతున్న మట్టి తవ్వకాలను నిలిపి వేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం యడవల్లిలో బీజేపీ నాయకులు మట్టితవ్వకాలును అడ్డుకున్నారు. అధిక లోడుతో టిప్పర్‌లు వెళ్లడంతో రహదారులు దెబ్బతింటున్నాయని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

గొలుసు చోరీకి యత్నం

వైరా: స్థానిక ఏసీపీ కార్యాలయం ఎదురుగా ఉన్న గంధం అపార్ట్‌మెంట్‌లో బుధవారం మహిళ మెడలో నుండి మరో మహిళ గొలుసు చోరీకి యత్నించింది. అపార్ట్‌మెంట్‌లోని గంధం బాల రాజేశ్వరి గదిలో టీవీ చూస్తుండగా గుర్తు తెలియని మహిళ వెనకనుండి వచ్చి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేయగా, బాల రాజేశ్వరి కేకలు వేయడంతో సదరు చెయిన్ వదిలివేసి పారిపోయింది. ఈ విషయమై సమాచారం అందుకున్న ఏసీపీ ఎం.ఏ.రెహమాన్, సీఐ టి.సురేష్, ఎస్ఐ వీరప్రసాద్ చేరుకుని సీసీ కెమెరాల పుటేజీ పరిశీలించారు.

ద్విచక్రవాహనం చోరీ

పెనుబల్లి : మండలంలోని వీఎం.బంజర్ పెట్రోల్ బంక్ సమీపంలోని నివాసం ఉంటున్న బి.శ్రీనివాసరావు ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని ఉంచగా గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు బుధవారం సీసీ కెమెరాల పుటేజ్ పరిశీలించి, వాహనాన్ని సత్తుపల్లి వైపు తీసుకెళ్లినట్లు గుర్తించి దర్యాప్తు చేపట్టారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

సత్తుపల్లిరూరల్: ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సత్తుపల్లిలోని రామునగరంలో ఉపాధిహామీ కూలీలను కలిసిన ఆయన సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో టి.యోబు, విజయ్‌కుమారి, భాష, నర్సింహారావు, వెంకట్రామయ్య, అజరయ్య, సుజాత, లక్ష్మి, రాంబాబు, నాగభూషణం, యేసుపాదం, లక్ష్మయ్య, రమాదేవి, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో మక్కల కొనుగోళ్లకు బ్రేక్

బోనకల్: మండలంలోని లక్ష్మీపురం పీఏసీఎస్ పాలకవర్గం మూడు రోజుల క్రితం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. ఇప్పటికే 9 వేల గోనె సంచులు కూడా రాగా, కేంద్రం మూసివేయాలని అధికారులు చెప్పడంతో పాలకవర్గం, రైతులు బుధవారం ఖమ్మంలో కలెక్టర్ గౌతమ్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. పాలకవర్గం సీపీఎం పార్టీ చేతుల్లో ఉండడం, బీఆర్ఎస్ నాయకులను ప్రారంభోత్సవానికి పిలవకపోవడంతోనే కొనుగోళ్లు నిలిపివేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ముష్టికుంట్లలో ఉన్న కొనుగోలు కేంద్రానికి వెళ్లాలంటే దూరంగా ఉన్నందున తక్షణమే లక్ష్మీపురంలోనూ కొనుగోళ్లకు అనుమతించాలని సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ గౌతమ్‌ను కోరారు.